BSNLEU

# బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్

## ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్

ఎఫ్ 2, పి&టి ఆఫీసర్స్ క్వార్టర్స్, ఆస్మాన్ మహల్, ఖైరతాబాద్, హైదారాబాద్-500004
ఫోన్ నం.040-23324896; మొబైల్-9440171616

సర్క్యులర్ తేదీ: 01.07.2016

ప్రియమైన కామ్రేడ్స్

**1) 5.7.2016 న ప్రదర్శనలు జయప్రదం చేయండి**

తన వద్ద పెండింగులో వున్న ప్రతిపాదనలను ఆమోదించటంలో బిఎస్ఎన్ఎల్ బోర్డు అసాధారణ జాప్యం చేస్తున్నందున, అందుకు నిరసనగా 5.7.2016న ప్రదర్శనలు నిర్వహించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించింది.

***బిఎస్ఎన్ఎల్ బోర్డు ఆమోదం కోసం ఎదురుచూస్తున్న ప్రతిపాదనలు:***

అ) బిఎస్ఎన్ఎల్ రిక్రూటిస్‌కు పెన్షన్ కంట్రిబ్యూషన్ - 3 శాతం పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బోర్డు ఆమోదించి డిఓటికి పంపించింది. దీనిని వెంటనే ఫైనలైజ్ చేయాలి. పెన్షన్ కంట్రిబ్యూషన్ 3 శాతం కాకుండా 12 శాతం చెల్లించాలి.

ఆ) 1.1.2007 నుండి 7.5.2010 వరకు రిక్రూట్ అయిన ఇతర కేడర్ల నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు టిటిఏలకు ఇచ్చిన విధముగా ఒక ఎడ్వాన్స్ ఇంక్రిమెంటు

ఇ) నాన్-ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ పాలసిలో భాగముగా నాన్-ఎగ్జిక్యూటివ్స్‌కు ఇ-1 పే స్కేలు

ఈ) క్యాజువల్ మజ్దూర్లకు గ్రాట్యుటీ

ఎస్ఎన్ఏటిటిఏతో కలిసి ఈ ప్రదర్శనలు అన్ని జిల్లా హెడ్ క్వార్టర్సులో జయప్రదం చేయండి.

**2) 2.7.2016న హైదారాబాద్ లో పబ్లిక్ సెక్టార్ ట్రేడ్ యూనియన్ల సదస్సు**

ప్రభుత్వరంగ సంస్థల ట్రేడ్ యూనియన్ల అఖిల భారత సదస్సు హైదారాబాద్ గాంధీభవన్‌లో 2.7.2016న జరుగుతుంది. కేంద్రములో వున్న ఎన్డీఏ ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రభుత్వరంగ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలవలన ప్రభుత్వరంగ సంస్థల మనుగడకు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు ఎదురవుతున్న సవాళ్లను చర్చించి తగు కార్యాచరణను నిర్ణయించేందుకు, సెప్టెంబరు 2, 2016 సమ్మెని ప్రభుత్వరంగ సంస్థలలో జయప్రదముగా అమలు చేసేందుకు అవసరమయిన ప్రచార కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈ సదస్సు జరుగుతున్నది.

**3) 2016 సెప్టెంబరు 2 జాతీయ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయుటకు, 3.7.2016న హైదారాబాద్ గాంధీ భవన్‌లో ఉదయం 10.30కు జరుగు తెలంగాణా రాష్ట్రస్థాయి సదస్సులో మరియు జులై రెండవ వారంలో విజయవాడలో జరుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సులో పాల్గొనండి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సెప్టెంబరు 2 న జాతీయ సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయి. ఈ సమ్మె జయప్రదం చేసేందుకు 3.7.2016 ఉదయం 10.30కు హైదారాబాద్ గాంధీభవన్‌లో సకల ట్రేడ్ యూనియన్ల తెలంగాణా స్థాయి సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు తెలంగాణలో వున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులను అధిక సంఖ్యలో సమీకరించేందుకు జిల్లా సెక్రెటరీలు కృషి చేయాలి. ఇదే విధముగా విజయవాడలో జులై రెండవ వారంలో జరుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలి.

**4) ఏడవ వేతన సంఘం సిఫార్సు చేసిన అతి తక్కువ పెరుగుదలనే ఆమోదించి ఉద్యోగుల న్యాయమయిన కోర్కెలను తిరస్కరించినందుకు వ్యతిరేకముగా 11.7.2016 నుండి కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె - మద్దతుగా 11.7.2016న ప్రదర్శనలకు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపు**

7వ వేతన సంఘం ఇప్పుడున్న కనీస వేతనం రూ. 7000ను రూ. 18000కు, అనగా 2.57 రెట్లు పెంచింది. ఈ ప్రకారం బేసిక్‌ను

2.57 శాతంతో హెచ్చించి కొత్త బేసిక్‌ను నిర్ధారించాలనే ఫిట్‌మెంట్ ఫార్ములాను సిఫార్సు చేసింది. ఈ ఫిట్‌మెంట్ ఫార్ములా వలన బేసిక్ మరియు డిఏలపై కేవలం 14.29 శాతం పెరుగుదల మాత్రమే లభిస్తుంది. ఈ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల జెఏసి, ఏకగ్రీవముగా వ్యతిరేకించింది. కనీస వేతనం రూ. 26,000 వుండాలని, ఇది రూ. 7000కు 3.7 రెట్లు కాబట్టి బేసిక్‌ను 3.7 తో హెచ్చించి కొత్త బేసిక్‌ను నిర్ధారించాలని డిమాండ్ చేసింది. కానీ మోడి ప్రభుత్వము ఈ రెండు ప్రధాన కోరికలను తిరస్కరించి 7వ వేతన సంఘం సిఫార్సులను యధాతథముగా ఆమోదించింది. దీనివలన బేసిక్, డిఏలపై కేవలం 14.29 శాతం పెరుగుదల మాత్రమే లభించే పరిస్థితి ఏర్పడింది. గత 70 సంవత్సరాలలో ఇది అతి తక్కువ పెరుగుదల. 7వ వేతన సంఘం సిఫార్సులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వరంగ సంస్థల ఎగ్జిక్యూటివ్‌లకు 1.1.2017 నుండి వేతన సవరణ జరపాలని ప్రభుత్వము 3వ పే రివిజన్ కమిటీని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇంత తక్కువ పెరుగుదల అమలు జరిగితే ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు కూడా ఇదే విధముగా తక్కువ పెరుగుదల అమలు చేసేందుకే ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. కాబట్టి ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వోద్యోగులతోపాటు ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు కూడా వ్యతిరేకించాలి. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకముగా 11.7.2016 నుండి నిరవధిక సమ్మె చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జెఏసి నిర్ణయించింది. ఈ సమ్మెకి మద్దతుగా 11.7.2016న అన్ని జిల్లాలలో ప్రదర్శనలు నిర్వహించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపును జయప్రదముగా అమలు చేయాలని జిల్లా కార్యదర్శులందరికి విజ్ఞప్తి చేస్తున్నాము.

**5. యూనియన్ సభ్యుల సంఖ్య పెద్ద ఎత్తున పెంచేందుకు ఇప్పటినుండే కృషి ప్రారంభించండి**

ఉన్న సభ్యులను కొనసాగిస్తూ కొత్త సభ్యులను పెద్ద ఎత్తున చేర్చుకునేందుకు ఇప్పటినుండే కృషి ప్రారంభించి జులై 15 లోగా కొత్త సభ్యుల సభ్యత్వ ఫారాలు అడ్మినిస్ట్రేషన్‌కు ఇచ్చే ఏర్పాటు చేయాలని జిల్లా/బ్రాంచి కార్యదర్శులకు విజ్ఞప్తి.

**6) బిఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్ విభజన**

బిఎస్ఎన్ఎల్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌ను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సర్కిల్స్‌గా విభజించాలని కార్పొరేట్ ఆఫీసు నిర్ణయించి నది. ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌కు సిజిఎంగా శ్రీ కె. దామోదరరావుగారిని, తెలంగాణ సర్కిల్‌కు సిజిఎంగా శ్రీ ఎల్. అనంతరామ్‌గారిని నియమించినది. హైదరాబాదులో ఇప్పుడున్న సర్కిల్ ఆఫీస్ సిబ్బందిని విజయవాడ సర్కిల్ ఆఫీసుకు ఆప్షన్‌లు అడుగుతారు. 31.7.2016లోగా ఈ ఆప్షన్లు ఫైనలైజ్ చేసి, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ విజయవాడకు సిబ్బందిని నియమిస్తారు. 1.8.2016 నుండి 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ సర్కిల్, అదేవిధంగా తెలంగాణ సర్కిల్ పూర్తిస్థాయిలో విడివిడిగా పనిచేస్తాయి.

అభినందనలతో

**జె. సంపత్‌రావు**

సర్కిల్ సెక్రటరీ